ఆదివారం | 08.02.2026 www.dailyreporttelugu.in

తెలుగు దినపత్రిక

# డైలీ రిపోర్ట్

ప్రతిరోజు ప్రజల పక్షాన

సంపుటి: 02 సంచిక: 119 పేజీలు: 04 ఎడిటర్: బక్క రవీందర్ ప్రచురణ: హైదరాబాద్ వెల: రూ.5–00



# అదే లక్ష్యంతో వచ్చా

## కాంగ్రెస్ పార్టీ 16వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి దొడ్డి శాంతి కుమార్






సంగారెడ్డి బ్యూరో ,డైలీ రిపోర్ట్ ,ఫిబ్రవరి 07;

*సీఎం రేవంత్ రెడ్డి ప్రజాపాలనలో అభివృద్ధి లక్ష్యంగా 16వ వార్డులో కౌన్సిలర్ బరిలో దిగానని.. ప్రజలు ఆశీర్వదించి గెలిపిస్తే.. వార్డు అభివృద్ధిలో భాగస్వామ్యం అవుతానని 16వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి దొడ్డి శాంతి కుమార్ ఓటర్లను అభ్యర్థించారు. ఈ నెల 11న జరిగే ఎన్నికల్లో కౌన్సిలర్ గా గెలిపిస్తే.. మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి ,టిజిఐఐసి చైర్ పర్సన్ నిర్మల జగ్గారెడ్డి సహకారంతో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, వీధి దీపాలు, త్రాగునీటికీ శాశ్వత పరిష్కారం, పారిశుద్ధ్యం, మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని హామీ ఇస్తున్నారు. యువకుడిగా తొలిసారిగా రాజకీయ పదవికై తాను పోరులో నిలిచానని.. ఈ ఒక్కసారి ప్రజలు నాకు అవకాశం ఇచ్చి.. మీ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ వార్డు అభివృద్ధికి కృషి చేయడంతో పాటు.. అన్ని రంగాల్లో వార్డును అభివృద్ధిపరిచి ఆదర్శంగా తీర్చిదిద్దుతామని ఆయన హామీ ఇచ్చారు.*

- అర్హులైన వారికి తెల్ల రేషన్ కార్డ్ మరియు పింఛన్లు ఇప్పించుటకు కృషి చేస్తాను.
- అర్హులైన పేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరి
- ఇంటి స్థలం లేని పేద కుటుంబాలకు జగ్గారెడ్డి గారి సహకారంతో 80 గజాల స్థలం ఇప్పించబడును.
- వార్డులో త్రాగు నీటి సరఫరా కొరకు ప్రత్యేక శ్రద్ధ.
- వార్డులో అవసరం ఉన్న చోట సి.సి. రోడ్లు నిర్మాణం.
- ప్రతి వారం మురికి కాలువల పరిశుభ్రత కొరకు ప్రత్యేక చర్యలు మరియు అవసరం ఉన్న చోట కొత్త మురికి కాలువలు నిర్మాణం.
- వార్డులో అవసరం ఉన్న చోట LED వీధి దీపాలు ఏర్పాటు చేసి వాటి నిర్వాహణకై ప్రత్యేక శ్రద్ధ
- వార్డు సమస్యలపై ప్రత్యేక దృష్టి మరియు సమస్యల పరిష్కారానికై ప్రత్యేక ఆఫీస్ (కార్యాలయం)
- మహిళ స్వయం సహాయక సంఘులకు ప్రత్యేక భవనం,
- వార్డులో బస్తి దవాఖాణ ఏర్పాటు
- జగ్గారెడ్డి గారి సహకారంతో
- అత్యవసర పరిస్థితులలో వ్యక్తిగత సహాయం.
- రోజువారి చెత్త సేకరణ
- మహిళలకు ప్రాధాన్యత మరియు మహిళల సమస్యలపై వెంటనే పరిష్కారానికై చర్యలు
- వార్డులో నీటి సమస్య ఉన్న చోట్ల బోర్లు వేయిస్తానని హామి ఇస్తున్నాను



## కాంగ్రెస్ తోనే అభివృద్ధి సాధ్యం

- ఇంద్రేశంలో కాట సుధా శ్రీనివాస్ ఇంటింటి ప్రచారం

2 లో

## గజ్వేల్ గౌరవం ప్రతిష్ట పెంచింది కేసీఆర్

- మహిళలకు ఫ్రీ పురుషులకు బస్సు టికెట్ చార్జ్ డబుల్
- హరీష్ రావు మాజీ మంత్రి

3 లో





# కాంగ్రెస్ తోనే అభివృద్ధి సాధ్యం

■ ఇంద్రేశంలో కాట సుధా శ్రీనివాస్ ఇంటింటి ప్రచారం



**ఇంద్రేశం, డైలీ రిపోర్ట్;** మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఇంద్రేశం మున్సిపాలిటీ పరిధిలోని ఇంద్రేశంలో 4వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి మన్నె లక్ష్మి, 13వ వార్డు అభ్యర్థి అశ్విని మురళి గార్లకు మద్దతుగా ప్రచారం చేపట్టిన సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీతోనే సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని, ప్రజా సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ ఎల్లప్పుడూ కట్టుబడి ఉందని పేర్కొంటూ, హస్తం గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను కోరారు.



ఒక్కసారి అవకాశం ఇవ్వండి..

# అభివృద్ధి చేసి చూపిస్తా

■ స్వతంత్ర అభ్యర్థి రొయ్యపల్లి అమృత గోపాల్

**పటాన్చెరు, డైలీ రిపోర్ట్;** జిన్నారం మున్సిపాలిటీ ఎన్నికల్లో 20వ వార్డు రాళ్లకత్వ స్వతంత్ర అభ్యర్థి రొయ్యపల్లి అమృత గోపాల్ పోటీ చేస్తున్నారు ఈనెల 11న జరగబోయే ఎన్నికల్లో ఉంగరం గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు ఒక్కసారి అవకాశం ఇవ్వండి అంటూ ప్రజలకు అందుబాటులో ఉంటూ నిరంతరం ప్రజాసేవే లక్ష్యంగా పనిచేస్తానని తెలిపారు ప్రజల మనిషిగా ఉంటానని తెలిపారు పదవి లేకుండాగానే ఎన్నో కుటుంబాలకు ఆర్థిక సహాయం సమస్యల పరిష్కారానికి కృషి చేశాను ఈ ఒక్కసారి నన్ను స్వతంత్ర అభ్యర్థిగా బరిలో ఉన్నాను నా మీద నమ్మకం ఉంచి రానున్న ఎన్నికల్లో ఉంగరం గుర్తుపై ఓటేసి గెలిపించగలరని రొయ్యపల్లి గోపాల్ అమృత గోపాల్ కోరారు. గెలిస్తే నా సొంతంగా చేయబోయే పనులను గ్యారెంటీ కార్డు ను విడుదల చేశారు ఉచిత ఆర్ఎంపీ డాక్టర్ వైద్యం అయిదు సంవత్సరాలు మరియు ప్రతి ఇంటికి పుట్టిన ఆడబిడ్డకు ఫిక్స్ డిపాజిట్ 5వేల రూపాయలు మరియు చదువుకునే పిల్లలకు బ్యాగులో బుక్కులు పెన్నులు అందజేయడం మరియు ఆడపిల్ల పెళ్లిలకు పదివేల రూపాయలు మగవారి పెళ్లిళ్లకు ఐదువేల రూపాయలు ఆర్థిక సహాయం చేస్తానని తెలియజేశారు రాళ్ల కత్వ గ్రామంలో మాకు ప్రజల్లోకెళితే ప్రజాదారణ ఉందిఒక్కసారి అవకాశం ఇవ్వండి... ఇండిపెండెంట్ గా పోటీ చేస్తున్న నాపై నమ్మకం ఉంచండి. ఒక్కసారి గెలిపిస్తే, మీ నమ్మకాన్ని అభివృద్ధిగా మార్చి చూపిస్తాను.

నిజాయితీకి

# అవకాశం ఇవ్వండి

■ 5 వ వార్డు ఇండిపెండెంట్ గా పోటీలో ఉన్న జోగు పద్మ

■ గెలుపు దిశగా ప్రచార ప్రభంజనం..

■ భారీ ప్రచార ర్యాలీ 5 వ వార్డును హోరెత్తించింది

■ ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చి ఆమెకు సంఘీభావం








**పటాన్చేరు, డైలీ రిపోర్ట్, ఫిబ్రవరి 07;**

నిజాయితీ తో , సమస్యలు పరిష్కరించాలంటే తపన, ప్రజలకు నిస్వార్థంగా సేవ చేయాలనే లక్ష్యంతో వస్తున్న తనను ఆదుకోవాలని జోగు పద్మ శనివారం ఇస్నాపూర్ మున్సిపాలిటీ లోని 5 వ వార్డులో ఆమె తన అనుచరులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాలనీ వ్యక్తిగా తనను ఆదరించి విజయం అందించాలని. ఇండిపెండెంట్ గా పోటీలో ఉన్న తన గుర్తు ఎయిర్ కండిషనర్ కు ఓటు వేసి విజయం అందించాలని నిర్ణయించారు. వార్డు సమస్యలు తన సమస్యలుగా భావించి పరిష్కారం చేస్తానని చెప్పారు. కాలనీ ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉండి సేవ చేస్తానని చెప్పారు. వార్డులో విద్యుత్ సమస్య, మురికి కాలువల నిర్మాణం, సీసీ రోడ్లు, వీధి దీపాల ఏర్పాటు తదితర సమస్యలు సాల్వ్ చేస్తానని హామీ ఇచ్చారు. సామాజిక సేవ కోసం వస్తున్న యువత రాజకీయాల్లోకి అవకాశం కల్పిస్తున్నారు. ఈ సందర్భంగా వార్డులో ఇంటింటికి తిరుగుతూ ఎన్నికల ప్రచారం జరిగింది.

# సివిల్స్ లో సత్తా చాటండి :మాచన

**డైలీ రిపోర్ట్, తెలంగాణ బ్యూరో**



" కలెక్టర్ కావాలి" అని కలలు కనడం కాదు, దాన్ని సాకారం చేసుకోవడానికి తపన పడాలని వ్యక్తిత్వ వికాస నిపుణులు ,పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్మెంట్ డిటీ మాచన రఘునందన్ యువత కు సూచించారు.తాజాగా యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సివిల్ సర్వీసెస్ కు నోటిఫికేషన్ జారీ చేసిన సందర్భంగా రఘునందన్ మాట్లాడుతూ..ఎంతో మంది యువతి, యువకులు తగిన దిశా నిర్దేశం లేక.."ఆ..మనం కలెక్టర్ అవుతామా?!" అనే అనుమానం తో నే సివిల్స్ వైపు ఆలోచించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం కూడా సివిల్స్ సాధన కోసం తపన పడే..అభ్యర్థుల కోసం స్టడీ సర్కిల్ ల ద్వారా తగు ప్రోత్సాహం ఇస్తోందని రఘునందన్ చెప్పారు.గ్రామీణ యువత చాలా మటుకు ఉన్నత విద్య ఉన్నపటికీ,అవకాశాల లభ్యత పై అవగాహన లేక, వారి శక్తి,యుక్తి కి సరియైన మార్గం సరైన సమయంలో కనపడక ఉన్నత ఆశయం దిశగా పడాల్సిన అడుగులు..దారి తప్పి..ఏదో దొరికింది చాలు అనే భావన తో ఫుల్ స్టాప్ పెట్టుకుంటున్నారని అన్నారు.కనీసం యూ పి ఎస్ సి నోటిఫికేషన్ వచ్చింది అనే విషయం తెలియని వారు సైతం ఉన్నారంటే, యువత తమ ప్రతిభ కు తగ్గ అవకాశాల అన్వేషణ లో ఎంత అనాసక్తి గా ఉన్నారో అవగతం అవుతుందని "మాచన" అభిప్రాయపడ్డారు.తాజాగా ఇపుడు జారీ ఐన యు పి ఎస్ సి నోటిఫికేషన్ ప్రకారం.. డిగ్రీ అర్హత ఉన్న అభ్యర్థులు ఈ నెల 24 వరకు ఆన్ లైన్లో అప్లై చేసుకోవచ్చని "మాచన" సూచించారు.వయస్సు,ఫీజు, పరీక్ష తేదీలు,తదితర సమాచారం యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ వెబ్ సైట్ లో ఉందని రఘునందన్ చెప్పారు.నేను సివిల్స్ క్రాక్ చేయాలి అని..గట్టిగా అనుకుంటే.. సాధించడం పెద్ద కష్టం ఏమి కాదని "మాచన" సూచించారు. గట్టి ప్రయత్నం మనదైతే.. ఐ ఏ ఎస్ కూడా మనదే అని రఘునందన్ ప్రేరణ కలిగించారు. అనుమానం, సంకోచం, అధైర్యం వీడనాడి.. మనం అద్భుతం అని నిరూపించుకునే సమయం వచ్చిందని సివిల్స్ కు అప్లై చేసి యు పి ఎస్ సి 2026 విజేతలుగా నిలవాలని రఘునందన్ సివిల్స్ ఆశావాహులకు ధైర్యం చెప్పారు






## ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి ప్రచారం

మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో నర్సాపూర్ మున్సిపాలిటీలో శనివారం నాడు పలు వార్డుల్లో ఎమ్మెల్యే సునీతలక్ష్మారెడ్డి విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు....

# గజ్వేల్ గౌరవం ప్రతిష్ట పెంచింది కేసీఆర్

- మహిళలకు ఫ్రీ పురుషులకు బస్సు టికెట్ చార్జ్ డబుల్
- గజ్వేల్ లో బిజెపికి ఓట్లు ఎందుకు వేయాలి
- హరీష్ రావు మాజీ మంత్రి



**గజ్వేల్, డైలీ రిపోర్ట్ ;** గజ్వేల్ అభివృద్ధి కెసిఆర్ తోనే సాధ్యమవుతుందని మాజీ మంత్రి హరీష్‌రావు పేర్కొన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం గజ్వేల్ లో పలు కార్నర్ మీటింగ్ లలో పాల్గొని ప్రసంగించారు. కెసిఆర్ చేసిన అభివృద్ధిని గుర్తుపెట్టుకుని ఆయనకు అండగా నిలవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. గజ్వేల్ లో అన్ని వర్గాలకు అనుకూలంగా అభివృద్ధి పనులు జరిగాయన్నారు. కులాల వారీగా ఆత్మగౌరవ భవనాలు, ముస్లింలకు షాదిఖాన, క్రిస్టియన్లకు ఫంక్షన్ హాల్ కుల మతాలకు అతీతంగా అభివృద్ధిని అందించినట్లు పేర్కొన్నారు. గజ్వేల్ లో జరిగిన అభివృద్ధి పనుల అన్నింటిలో నిత్యం స్థానిక ప్రజలకు కెసిఆర్ కనిపిస్తారని పేర్కొన్నారు. బిఆర్ఎస్ పై కాంగ్రెస్, బిజెపి చేస్తున్న ఆరోపణలకు అంతూ పొంతూ లేకుండా పోయిందని హరీష్ రావు పేర్కొన్నారు. మిషన్ కాకతీయ రూ 5000 కోట్లతో పనులు జరిగితే రూ 50 వేల కోట్లు అవినీతి జరిగినట్లు, కాలేశ్వరం రూ 84 వేల కోట్లతో పనులు జరిగితే లక్ష కోట్ల కుంభకోణం ఎలా అవుతుందని ప్రజలు గుర్తించాలన్నారు.

కాంగ్రెస్ హామీలన్నీ నీరుగారి పోయాయని హరీష్ రావు పేర్కొన్నారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం అంటూనే పురుషులకు డబుల్ చార్జ్ పెంచినట్లు పేర్కొన్నారు. గజ్వేల్ లో నిర్మించిన ఆస్పత్రులను నిర్వీర్యం చేస్తూ ఇక్కడ పనిచేస్తున్న వైద్యులను హుస్నాబాద్ కు తీసుకుపోయినట్లు ఆరోపించారు. గజ్వేల్ పై కక్షగట్టి పని చేస్తున్న కాంగ్రెస్ కు ఓట్లు ఎందుకు వేయాలని ప్రశ్నించారు. బిజెపి గుడి కట్టిందా.. బడి కట్టిందా ఈ పార్టీకి ఓట్లు ఎందుకు వేయాలన్నారు. గజ్వేల్ గౌరవం, ప్రతిష్ట పెరగాలంటే కెసిఆర్ కు స్థానిక ప్రజలు అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమాలు ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి వంటేరు ప్రతాపరెడ్డి లతో పాటు అలవాటుల అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు.

# దైనందిని రాయడం గొప్ప అలవాటు

- టుబాకో కంట్రోల్ హీరో అవార్డు గ్రహీత మాచన రఘునందన్

అధికారులకు, ఉద్యోగులకు మాత్రమే గాక ప్రతి ఒక్కరికి దైనందిని ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్మెంట్ డిటీ, టుబాకో కంట్రోల్ హీరో అవార్డు గ్రహీత మాచన రఘునందన్ అన్నారు. గెజిటెడ్ అధికారుల సంఘం హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఎం బి కృష్ణా యాదవ్ శనివారం 2026 టి జి వో దైనందిని ని రఘునందన్ కు బహుకరించారు. ఈ సందర్భంగా "మాచన" మాట్లాడుతూ.. నియమ నిబంధనలు, సాధారణ సెలవులు, వేతన వివరాల తో పాటు వ్యక్తిగత సమాచారాన్ని కూడా దైనందిని లో నిక్షిప్తం చేయడం ఓ హార్డ్ కాపీ లా ఉపయోగపడుతుందని రఘునందన్ స్పష్టం చేశారు. ఫీల్డ్ వర్క్ చేసే అధికారుల టూర్ డైరీ కి ప్రతి రోజూ ఎప్పటికపుడు దిన చర్య ను రాయడం వల్ల ఏ రోజు ఎక్కడికి వెళ్లాం.ఎవరిని కలిశాం అనే విషయాలను డైరీ లో రాస్తే, ఏదో ఒక సందర్భం లో పనికి వస్తాయని స్పష్టం చేశారు



# వార్డు అభివృద్ధి జరగకపోతే పదవికి రాజీనామా చేస్తా

- 7వ వార్డు అభ్యర్థి సింగారపు సత్యనారాయణ గుప్త సంచలన అఫిడవిట్

**ఇస్నాపూర్, డైలీ రిపోర్ట్ :** రాజకీయాల్లో జవాబుదారీతనానికి కొత్త అర్థం చెబుతూ, ఇస్నాపూర్ మున్సిపాలిటీ 7వ వార్డు బీజేపీ అభ్యర్థి సింగారపు సత్యనారాయణ గుప్త ఒక సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్నారు. కేవలం నోటి మాటలతో కాకుండా, తన ఎన్నికల వాగ్దానాలను రూ. 100 నాన్‌జుడీషియల్ స్టాంపు పేపర్ ద్వారా అఫిడవిట్ రూపంలో ప్రజల ముందుకు తెచ్చారు. వార్డు ప్రజల సంక్షేమం మరియు అభివృద్ధి కోసం తాను కట్టుబడి ఉన్నానని, ఒకవేళ గెలిచిన రెండు ఆర్థిక సంవత్సరాల్లో తన వాగ్దానాలను నెరవేర్చలేకపోతే, తన కౌన్సిలర్ పదవికి తక్షణమే రాజీనామా చేస్తానని ఆయన ఈ అఫిడవిట్ ద్వారా శపథం చేశారు.





### అఫిడవిట్‌లో పేర్కొన్న ప్రధానాంశాలు:

- **పారదర్శక పాలన:** ఇళ్ల నిర్మాణ అనుమతుల్లో అవినీతికి తావు లేకుండా, ప్రభుత్వం నిర్ణయించిన ఫీజులకే పనులు జరిగేలా చూడటం. ఇంటి నంబర్లు, మున్సిపల్ అసెస్మెంట్ సమస్యలను ఉచితంగా పరిష్కరించడం.
- **మౌలిక సదుపాయాలు:** ప్రతి వీధికి సి.సి. రోడ్ల నిర్మాణం, ముక్తంగా చెరువు వరద నీరు మరియు డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడం. ప్రతి ఇంటికీ తాగునీరు అందించడంతో పాటు కొత్త వాటర్ ట్యాంకుల నిర్మాణం.
- **ప్రజారోగ్యం, భద్రత:** వార్డులో ఉచిత R.O. వాటర్ ప్లాంట్ల ఏర్పాటు. CSR నిధులతో సీసీ కెమెరాల ఏర్పాటు ద్వారా భద్రతను పటిష్టం చేయడం.
- **పర్యావరణం:** ఖాళీగా ఉన్న ప్రభుత్వ స్థలాల్లో పార్కులు, ఓపెన్ జిమ్‌లు మరియు నర్సరీల అభివృద్ధి.
- **సామాజిక బాధ్యత:** కుల, మత, వర్గ భేదాలు లేకుండా సాధారణ ప్రజలందరి సంక్షేమం కోసం నిష్పక్షపాతంగా కృషి చేయడం. 18 ఏళ్లు నిండిన అర్హులకు ఉచితంగా డ్రైవింగ్ లైసెన్సులు ఇప్పించడం.

ఈ సందర్భంగా సత్యనారాయణ గుప్త మాట్లాడుతూ.. "ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలనే ఉద్దేశంతోనే ఈ అఫిడవిట్ సమర్పించాను. మార్పు నా వార్డు నుండే మొదలవ్వాలి. అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో వార్డు రూపురేఖలు మారుస్తాను, లేని పక్షంలో పదవిలో కొనసాగే నైతిక హక్కు నాకు ఉండదు" అని స్పష్టం చేశారు. వార్డు ప్రజలు ఈ అవకాశాన్ని గమనించి, అభివృద్ధికి పట్టం కట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



## మున్సిపల్ ఎన్నికల దృష్ట్యా
# 11న పబ్లిక్ హాలిడే

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రావీణ్య

**సంగారెడ్డి, ఫిబ్రవరి 07 :** రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికలు - 2026 సందర్భంగా ఓటర్లు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేందుకు, జిల్లాలో ఎన్నికలు నిర్వహించనున్న మున్సిపాలిటీల పరిధిలో ఫిబ్రవరి 11 (బుధవారం) నాడు ప్రభుత్వ సెలవుగా ప్రకటించినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రావీణ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 11న ఎన్నికలు జరగనున్న సంగారెడ్డి, సదాశివపేట, కోహీర్, జహీరాబాద్, నారాయణఖేడ్, జిన్నారం, ఆందోల్-జోగిపేట, ఇస్నాపూర్, ఇంద్రేశం, గడ్డపోతారం, గుమ్మడిదల మున్సిపాలిటీల పరిధిలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, స్థానిక సంస్థలు, ప్రభుత్వ-ప్రైవేటు సంస్థలు, వ్యాపార సంస్థలకు పబ్లిక్ హాలిడే వర్తిస్తుందని కలెక్టర్ తెలిపారు. ఎన్నికలు జరగనున్న సంబంధిత మున్సిపాలిటీల పరిధిలో ఉన్న ప్రభుత్వ, ప్రైవేట్ రంగ సంస్థలు మరియు వ్యాపార సంస్థల (ఫర్మ్‌లు) లో పనిచేస్తున్న ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకునేలా నెగోషియబుల్ ఇన్స్ట్రుమెంట్స్ యాక్ట్, 1881 ప్రకారం వేతనంతో కూడిన సెలవు మంజూరు చేయాలని సంబంధిత యాజమాన్యాలకు ఆదేశాలు జారీ చేసినట్లు వెల్లడించారు. ఎన్నికల పోలింగ్ నిర్వహణకు వినియోగించే అన్ని ప్రభుత్వ భవనాలు, విద్యా సంస్థలకు ఫిబ్రవరి 10 (మంగళవారం) నాడు కూడా సెలవు ప్రకటించినట్లు తెలిపారు. అదేవిధంగా, ఓట్ల లెక్కింపు కోసం వినియోగించే ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థల భవనాలకు లెక్కింపుకు ముందు రోజు అయిన ఫిబ్రవరి 12 (గురువారం) మరియు లెక్కింపు రోజు ఫిబ్రవరి 13 (శుక్రవారం) రెండు రోజుల పాటు లోకల్ హాలిడే వర్తిస్తుందని పేర్కొన్నారు. ఎన్నికలు పారదర్శకంగా, ప్రశాంతంగా, సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. ప్రతి ఓటరు తప్పనిసరిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కోరారు.

# ఎస్‌పీఎఫ్ సంక్షేమానికి కీలక నిర్ణయం

**హైదరాబాద్,డైలీ రిపోర్ట్:** రాష్ట్ర భద్రత కోసం అహర్నిశలు పనిచేస్తున్న తెలంగాణ ప్రత్యేక రక్షణ దళం (TGSPF) సిబ్బంది సంక్షేమానికి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. సిబ్బందితోపాటు వారి కుటుంబాలకు సంపూర్ణ భద్రత కల్పించాలనే లక్ష్యంతో తెలంగాణ ఎస్‌పీఎఫ్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (SBI) మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. సికింద్రాబాద్ రాణిగంజ్‌లోని బుద్ధభవన్‌లో ఉన్న ఎస్‌పీఎఫ్ ప్రధాన కార్యాలయంలో ఒప్పందంపై సంతకాలు జరిగాయి. ఈ ఒప్పందం ద్వారా ఎస్‌పీఎఫ్ సిబ్బందికి ప్రత్యేకంగా రూపొందించిన పోలీస్ శాలరీ ప్యాకేజీ అమలులోకి రానుంది.

తెలుగు దినపత్రిక
డైలీ రిపోర్ట్
ఆదివారం | హైదరాబాద్
08-02-2026
www.dailyreporttelugu.in



# కాంగ్రెస్ కు ఓటు వేసి మళ్లీ మోసపోవద్దు

- మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్ రెడ్డి.
- 11వ వార్డు లో కొండన్ సావిత్రి సురేందర్ గౌడ్ తరుపున ఇంటింటి ప్రచారం.



**మెదక్ ప్రతినిధి, డైలీ రిపోర్ట్**
కాంగ్రెస్ కు ఓటేసి మరోసారి మోసపోవద్దని మాజీ డిప్యూటీ స్పీకర్ బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు యం.పద్మాదేవేందర్ రెడ్డి అన్నారు. మెదక్ పట్టణంలోని 11వ వార్డులో బిఆర్ఎస్ అభ్యర్థి కొండన్ సావిత్రి సురేందర్ గౌడ్ తరుపున శనివారం ఇంటిటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కేసిఆర్ సహకారంతో మెదక్ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానన్నారు. పట్టణ ప్రజల చిరకాల కోరిక అయిన మెదక్ జిల్లా కేంద్రం ఏర్పాటు చేసి ప్రజల కళ నెరవేర్చామన్నారు.కలెక్టరేట్,జిల్లా ఎస్పీ కార్యాలయం, రోడ్ల విస్తరణ తోపాటు ఎన్నో అభివృద్ధి పనులు చేసి పట్టణాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లామన్నారు.గత ప్రభుత్వం హయాంలో ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టినట్లు చెప్పారు. మిషన్ భగీరథ పథకం త్రాగు నీటి ఎద్దడి పరిష్కారం, పంటల సాగుకు నిరంతరంగా 24 గంటల విద్యుత్ సరఫరా, రైతు బీమా, రైతు బంధు పథకాలను అమలు చేసినట్లు పేర్కొన్నారు. కాంగ్రెస్ హామీలు నీటి మూటలు అయ్యాయని అన్నారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందన్నారు.ఆసరా పెన్షన్లు , రైతులకు సంపూర్ణ రుణమాఫీ, కల్యాణ లక్ష్మి పథకం కింద తులం బంగారం హామీ తుంగలో తొక్కరన్నారు.ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తయినా ఇప్పటివరకు ఇటుక తీసి ఇటుక పెర్వలేదన్నారు.ఇది మల్కాజిగిరి కాదని,ఇక్కడ ప్రజలను భయ భ్రాంతులకు గురి చేస్తే చూస్తూ కోరుకునేది లేదన్నారు. నేను టికెట్ ఇచ్చి గెలిపించుక్కున్న వ్యక్తి నేను ఓటమి చెంది బాధలో వుంటే నన్ను వదిలి అధికార పార్టీలో చేరితే కొండన్ సావిత్రి సురేందర్ గౌడ్ అన్నగారు అధికా పార్టీని వదిలి నాకు అండగా నిలబడటానికి బిఆర్ఎస్ చేరారాన్నారు.కావునా కొండన్ సావిత్రి సురేందర్ గౌడ్ గారిని భారీ మెజారిటీ తో గెలిపించి కాంగ్రెస్ పార్టీ కి బుద్ధి చెప్పాలన్నారు.దొంగ హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్‌ను ప్రజలు మరోసారి నమ్మి మోసపోవద్దన్నారు.11వ వార్డు అన్నిరంగాల్లో అభివృద్ధి చెందాలంటే కొండన్ సావిత్రి సురేందర్ గౌడ్ ను గెలిపించుకోవాలన్నారు. ఇట్టి కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ప్రభు రెడ్డి,విష్ణు వర్ధన్ రెడ్డి, అంజాగౌడు,ప్రతాప్ రెడ్డి, మల్లేష్ యాదవ్, చేరణ్ గౌడ్, ప్రభు మరియు అధిక సంఖ్యలో కాలనీ వాసులు పాల్గొన్నారు.

# మోసాల కాంగ్రెస్ కు బుద్ధి చెప్పాలి.

- 12వ వార్డు బిఆర్ఎస్ అభ్యర్థి అనీస్ ఫాతిమా ఇందాద్ ఆలీకి ఓటువేసి భారీ మెజారిటీ తో గెలిపించాలి.
- మాజీ డిప్యూటీ స్పీకర్, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు పద్మాదేవేందర్ రెడ్డి.




**మెదక్ ప్రతినిధి, డైలీ రిపోర్ట్**
మెదక్ మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం పట్టణలోని 12వ వార్డులో అభ్యర్థి అనీస్ ఫాతిమా ఇందాద్ ఆలీ తరుపున బిఆర్ఎస్ నాయకులు మరియు కాలనీ వాసులతో కలిసి భారీ ర్యాలీ మరియు ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా పద్మదేవేందర్ రెడ్డి మాట్లాడుతూ...గ్యారెంటీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, ప్రజలను మోసం చేయడమే ధ్యేయంగా ఆ పార్టీ పనిచేస్తోందని ధ్వజమెత్తారు. పాలనను గాలికొదిలేసి రాష్ట్రాన్ని నాశనం చేస్తున్నారని ఆరోపించారు.గతంలో జరిగిన అభివృద్ధి, రెండేళ్లలో జరిగిన అభివృద్ధిని ఆలోచించి ఓటు వేయాలని కోరారు. బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి అనీస్ ఫాతిమా ఇందాద్ ఆలీని భారీ మెజారిటీతో గెలిపించాలని ఈ సందర్భంగా ఓటర్లను కోరారు.

# నాయీ బ్రాహ్మణుల సంక్షేమానికి ప్రాధాన్యం..

- శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



**శేరిలింగంపల్లి, డైలీ రిపోర్ట్;** శేరిలింగంపల్లి డివిజన్ లోగల గోపినగర్ లో ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్ర పూర్వ స్టేట్ సోషల్ వెల్ఫేర్ బోర్డు ఛైర్పర్సన్ రాగం సుజాత నాగేందర్ యాదవ్ సొంత ఖర్చుల తో నాయి బ్రాహ్మణ సంఘం వారి అభ్యున్నతికి బాటలు వేస్తూ.. నూతనంగా నిర్మించిన నాయీ బ్రాహ్మణ కమిటీ హాల్ శిలాఫలకాన్ని స్థానిక నాయకులతో కలిసి ముఖ్య అతిథులుగా పాల్గొని శంకుస్థాపన శిలాఫలకాన్ని ఆవిష్కరించిన గౌరవ శేరిలింగంపల్లి కార్పొరేటర్ శ్రీ రాగం నాగేందర్ యాదవ్ ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ... నాయి బ్రాహ్మణుల సంక్షేమం మరియు అభివృద్ధి కోసం స్థానిక ఎమ్మెల్యే శ్రీ అరెకపూడి గాంధీ గారి సహకారంతో నిరంతరం కృషి చేశామని అన్నారు. నాయీ బ్రాహ్మణ కమ్యూనిటీ హాల్ కుల సమావేశాలు, సంక్షేమ పథకాల అవగాహన, చిన్న తరహా వివాహాలు లేదా సమావేశాలు జరుపుకోవడానికి వినియోగించుకోవాలని సూచించారు. సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాల్లో నాయీ బ్రాహ్మణులు రాణించాలని పిలుపునిచ్చారు. భవిష్యత్తులో గోపినగర్, నెహ్రూనగర్ తదితర కాలనీలను, బస్తీలను అభివృద్ధి పరుస్తానని హామీ ఇచ్చిన కార్పొరేటర్ శేరిలింగంపల్లి నాయి బ్రాహ్మణ సంక్షేమ సంఘం తరపున శ్రీమతి రాగం సుజాత నాగేందర్ యాదవ్ కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు రాజు యాదవ్, డివిజన్ అధ్యక్షులు వీరేశం గౌడ్, హోప్ ఫౌండేషన్ ఛైర్మెన్ కొండా విజయ్, మాజీ కౌన్సిలర్ రాజేశ్వరమ్మ, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, వార్డ్ మెంబర్ శ్రీకళ, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, గోపినగర్ అంబేద్కర్ భవన్ అధ్యక్షులు రమేష్, జనరల్ సెక్రటరీ సత్యనారాయణ, గణపురం రవీందర్, గఫర్, నరసింహారెడ్డి నరసింహా రెడ్డి, సాయన్న అధ్యక్షులు, ముత్యాల రవిందర్ ప్రధాన కార్యదర్శి, పరుశురాం ఉపాధ్యక్షులు, బీదర్ కోట శేఖర్ కోశాధికారి, రవి కుమార్ చైర్మన్, మాణిక్ ప్రభు వైస్ చైర్మన్, అధ్యక్షులు భాస్కర్, మైలారం సురేష్ ముఖ్య సలహాదారులు ముత్యాల జనార్ధన్, దైవపూజ దశరథ్, బిక్షపతి, శివ రామయ్య వర్కింగ్ ప్రెసిడెంట్లు సత్యం, మల్లేష్ కుమార్, పాల్గొన్నారు.



# గజ్వేల్–ప్రజ్ఞాపూర్ లో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా కూన శ్రీశైలం గౌడ్ ప్రచారం

**గజ్వేల్, డైలీ రిపోర్ట్** గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ అభ్యర్థులకు మద్దతుగా మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ విస్తృత ప్రచారం నిర్వహించారు. 1, 8, 9, 10, 11, 12వ వార్డుల్లో కౌన్సిలర్ అభ్యర్థుల తరపున ప్రచారం చేస్తూ మున్సిపాలిటీ అభివృద్ధి, మల్లన్న సాగర్ ముంపు బాధితుల ఆర్అండ్ఆర్ ప్యాకేజీ సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. రేణుక ఎల్లమ్మ తల్లి దర్శనం అనంతరం గౌడ సంఘం సభ్యులతో సమావేశమై వారి సమస్యలను తెలుసుకున్నారు.

# జ్యోతిరావు పూలే విగ్రహాన్ని తొలగించే యత్నం?

- విగ్రహంపై రాళ్లతో దాడి
- నిరసన వ్యక్తం చేసిన జ్యోతిరావు పూలే అభిమాన సంఘం

**పటాన్‌చెరు(డైలీ రిపోర్ట్)** తెల్లాపూర్ మున్సిపాలిటీ ప్రధాన కూడాలి వద్ద జ్యోతిరావు పూలే అభిమాన సంఘం ఏర్పాటు చేసిన జ్యోతిరావు పూలే విగ్రహాన్ని కొందరు వ్యక్తులు తోసివేసి రాళ్లతో దాడి చేశారని రామచంద్రపురం జాతీయ రహదారి ఆనుకుని ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. అంటరానితరం, కుల వ్యవస్థ నిర్మూలన మహిలోద్దరణకు పాటుపడిన మహనీయుని విగ్రహాన్ని తొలగించే ప్రయత్నం చేయడం రాళ్లతో దాడి చేయడం ఎంతవరకు సమంజసమని సంజీవ ఆవేదన వ్యక్తం చేశారు. విగ్రహ ఏర్పాటు విషయంలో తగ్గబోమని జ్యోతిరావు పూలే మహనీయుని విగ్రహాన్ని సరిదిద్ది విగ్రహార పాటలు చేస్తామని మహనీయుని విగ్రహ ఏర్పాటులో ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. సమాజంలో తనకు ఎవరు వ్యక్తిగతమైన శత్రువులు లేరని సామాజిక తత్వవేత్త ఆయన జ్యోతిరావు పూలే విగ్రహ ఏర్పాటు వివాదం చేయవద్దని మీడియా ముఖంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాగేశ్వర రావు, ముక్కా నరసింహారావు, ఏడుకొండలు, బి నరసింగరావు, సంజీవ్ కుమార్,మహిపాల్ గౌడ్ జ్యోతిరావు పూలే అభిమానులు పాల్గొన్నారు.



Printed and Published by Bakka Ravinder, On Behalf Daily Report Publications and Broadcasting News, Sangareddy Municipality, Ganesh Nagar, H. No 3-11. Sangareddy District Telangana State, Editor. B. Shirisha, Print code TELTEL2019/082422, Cell: 85019 19707